## రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

- రైతుల సంక్షేమం కోసం చిత్త శుద్ధితో పనిచేయండి
- సాగునీటి సంఘ అధ్యక్షులను డైరెక్టర్లను అభినందించిన ఎమ్మెల్యే ,మాజీమంత్రి

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 15, ప్రభాతవార్త


ఎన్నికైన వారితో ఎమ్మెల్యే, మాజీ మంత్రి

రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో ఏకగ్రీవమైన 15 సాగు నీటి సంఘాల పాలకవర్గం సభ్యులతో పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఏకగ్రీవమైన 15 సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘం అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు డైరెక్టర్లు ఎమ్మెల్యే,మాజీ మంత్రికి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు అదే బాటలో సాగునీటి సంఘ పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు .రైతులు ఎంతో బాధ్యతతో ఉన్నతమైన పదవిని మనకు అప్పగించారని వారి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాల్సిన అవసరం మనందరిపై ఉందని గుర్తు చేశారు. ప్రతి ఎకరాకు సాగునీటిని అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా మనందరిపై ఉందని తెలిపారు. సాగినీటి సంఘాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎలాంటి భేషజాలకు పోకుండా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు 90 డ్రిప్పు ,స్ప్రింకర్లను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. 2025 ఏప్రిల్ లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ పెట్టుబడి సహాయాన్ని ఏడాదికి 20,000 రైతులకు అందజేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల పాలకవర్గ సభ్యులు చిత్తశుద్ధితో రైతుల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు ఆయా మండలాల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఒయాసిస్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త


రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి

మంచి రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హోటల్ నిర్వాహకులకు సూచించారు. పుట్టపర్తి గణేష్ సర్కిల్ లో జనసేన నాయకుడు అబ్దుల్లా ఏర్పాటు చేసిన ఒయాసిస్ నూతన రెస్టారెంట్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యేకు హోటల్ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి జిల్లా కేంద్రంలో నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తే జనం కూడా వాటిని ఆదరిస్తారని పేర్కొన్నారు. ప్రజలకు రుచికరంతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా రాజీ పడకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల్లో మంచి గుర్తింపు రావాలంటే ఒక బ్రాండ్ సంపాదించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని వినియోగదారులను ఆకట్టుకునేలా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడిగా ఎస్ఎన్ చంద్రశేఖర్

గుడిబండ డిసెంబర్ 15 ప్రభాతవార్త:


సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు ఎస్ఎన్ చంద్రశేఖర్

మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామ ఆయకట్టు సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడిగా ఎస్ఎన్ చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ఎంఎల్ఎ ఎంఎస్ రాజు,మాజీ ఎంఎల్సీ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, కన్వీనర్ మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,క్లస్టర్ ఇంచార్జీ లక్షీనరసప్ప, ఆయకట్టు సంఘం అధ్యక్షురాలు అమ్మాజమ్మ, ఆయకట్టు సాగునీటి వినియోగదారులు,ముత్తుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## ఘనంగా నాగుల ప్రతిష్టాపన కార్యక్రమం

గుడిబండ డిసెంబర్ 15 ప్రభాతవార్త:


నాగులను ప్రతిష్టించిన దృశ్యం

మండల పరిధిలోని శంకరగల్లు గ్రామం లో నాగులకట్ట ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శంకరగల్లు గ్రామంలో దళితులు నూతనంగా నిర్మించిన నాగుల కట్ట వద్ద నూతన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల విగ్రహానికి హోమం, గంగపూజ, గోపూజ ,పుణ్యావచనం, దేవా నంది,రుత్విక్ కరణం, కలశపూజ, నవగ్రహపూజ, గణపతిహోమం, వాస్తు పురుష హోమం,నవగ్రహ హోమం, నాగదేవత ప్రాణ ప్రతిష్ట, నేత్రాన్మిలనం, బలిహరణ,దేనుదర్పణ దర్శనం, కుంబాభిషేకం,మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయమ్మ నరేంద్ర, వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి ఈరలక్కప్ప,ఎంపిటిసి పుష్పలతనాగేంద్ర,మాజీ సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ బాదిపల్లెప్ప, గ్రామస్తులు నాగప్ప, ఎస్ కే హనుమంతరాయప్ప, లాయర్ లక్ష్మీనారాయణ,దళవాయి జల్లెప్ప, విగ్రహదాత రాజబాబు, పీఎం లక్ష్మినరసప్ప, చిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరు తీసుకొస్తాం

- నూతన సాగునీటి సంఘం సభ్యులతో టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ - ఆయకట్టు రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనన్న శ్రీరామ్

బత్తలపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త


పరిటాల శ్రీరామును పూలమాలతో సత్కరిస్తున్న నూతన సాగునీటి సంఘం అధ్యక్షులు


కొత్తగా ఎంపికైన సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో పరిటాల శ్రీరామ్

ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన సభ్యులు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి పార్టీలకు చెందిన సానుభూతిపరులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఎక్కడా గొడవలు లేకుండా సామరస్యపూర్వకంగా ఎన్నికలు జరగడం హర్షనీయమన్నారు. అయితే నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షయులు, టీసీమెంబర్లు ఎంతోబాధ్యతగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆయకట్టు రైతులు మనపై ఎంతో నమ్మకంతో ఏకగ్రీవం అయ్యేలా చేశారన్నారు. నియోజకవర్గంలో గతంలో చెరువులకు నీరు వచ్చినా.. ఆయకట్టుకు వదలకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. దీని వలన చెరువుల కింద ఆయకట్టు పూర్తిగా దెబ్బతిందన్నారు. ఇప్పుడు ఆ భూములన్నింటినీ సాగులోకి తీసుకురావాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. గతంలో చెరువు కింద ఎంత ఆయకట్టు ఉందో అంత ఆయకట్టు తిరిగి సాగులోకి రావాలన్నారు. రైతు సాగు చేసిన ప్రతి పంటకు సరైన దిగుబడి తీసుకుని, లాభాలు వచ్చే విధంగా మీరే చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా నీరు అందని చెరువులకు వచ్చే రెండు మూడేళ్లలో శాశ్వతంగా నీరు వచ్చే మార్గాలను అన్వేషిస్తున్నట్టు పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పరాచెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు ముసుగు నారప్ప, దంపేట్ల సాగునీటి సంఘం అధ్యక్షుడు ఉపేంద్ర నాయుడు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ లను ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అభినందించారు. డైరెక్టర్లు వెంకటప్ప, నరసింహులు, ఎల్లప్ప, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, నారాయణప్ప,శంకర్ నారాయణ, సావిత్రమ్మ, క్లస్టర్ ఇన్చార్జ్ సురేంద్ర నాయుడు, గురు ప్రసాద్, సూర్యనారాయణ, పురుషోత్తం నాయుడు, విశ్వనాథ్, రామకృష్ణ నాగప్ప నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయం నందు పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

అమరాపురం డిసెంబర్ 15 ప్రభాతవార్త


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవిపొట్టిశ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి సిబ్బంది సమక్షంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టిశ్రీరాములు చేసినకృషిని వివరించారు. అలాంటి మహనీయులు చేసిన త్యాగఫలం ద్వారానే నేడు ఆంధ్ర రాష్ట్రంగాఏర్పడిందన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు.

## లక్ష దీపోత్సవ వేడుకల్లో పెనుకొండ డిఎస్పి


సిద్దేశ్వర స్వామి పూజల్లో పెనుగొండ డిఎస్పి దృశ్యం

అమరాపురం డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి లక్ష దీపోత్సవం మరియు పూల రథోత్సవ వేడుకల్లో పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడుజయకుమార్, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప తదితరులు డిఎస్పీకి సన్మానం చేశారు. అనంతరం ఇంచార్జ్ ఎస్ఐ రాజకుల్లయప్ప,ఎఎస్ఐలు రామాంజనేయులు చంద్రశేఖర్ హెడ్ కానిస్టేబుల్ లు రవి,మధుసూదన్ తదితరులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాల్లో బందోబస్తుపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## విద్యార్థులకు బిజెపి నాయకుడు గోపీనాథ్ దుప్పట్ల పంపిణీ

పెనుకొండ డిసెంబర్ 15 ప్రభాతవార్త


విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకుడు గోపీనాథ్

పట్టణంలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు బిజెపి నాయకుడు గోపీనాథ్ దుప్పట్లు పంపిణీ చేశారు ఆదివారం ఆయన హాస్టల్.కు వెళ్లి హాస్టల్లో ఉన్న విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. గోపీనాథ్ మాట్లాడుతూ చలికాలంలో విద్యార్థులు చలి తో బాధపడడం చూసి దుప్పట్లు భీమ్లా నాయక్ ఇవ్వడం సంతోషమన్నారు.హాస్టల్ నందు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతుండడం వల్ల విద్యార్థులు విద్యపై దృష్టి సారించలేక పోతున్నారన్నారు. వీలైనంత వరకు బీద విద్యార్థుల కోసం వారి చదువుల కోసం సహాయం చేస్తామని బడుగు బలహీన వర్గాల పిల్లలు తల్లిదండ్రులను వదిలి హాస్టల్ లో ఉంటూ చదువుకోవడం బాధాకరమన్నారు. వారికి వసతులు కల్పించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో భీమ్లా నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం

రామగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి మండలం, రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన బోయనాగన్న మూత్రపిండాల డయాలసిస్ కోసం 10వేలు ఆర్థిక సాయం చేయడంతో పాటు పెద్ద కొండాపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ వన్నూరప్ప గత 5 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు దుబ్బార్లపల్లి గ్రామానికి చెందిన బుర్ర వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లి వారిని పరామర్శించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలి

- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలేపల్లి ప్రశాంత్ కుమార్

బుక్కపట్నం డిసెంబర్ 15 ప్రభావతవార్త

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములకు భారతరత్న ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్ తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ తెలుగు జాతి అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహోన్నత వ్యక్తిని తెలిపారు. సంఘం నాయకులు నాగభూషణం, హరి, అశోక్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలి - సిపిఐ నాయకుల డిమాండ్

బత్తలపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వెంటనే నిధులు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పోట్లమర్రి వేలుపుమడుగు గ్రామాలలో సిపిఐ నాయకులు గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వేమయ్యా, నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత సంఘం, చేతి వృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలవుతున్నా గ్రామ అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం, పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించకపోవడం, రోజురోజుకు ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. ప్రజలందరూ ఆరు గ్యారెంటీలు అందిస్తారా లేదా అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రైతులను, వ్యవసాయ కార్మికులతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమణ, బత్తలపల్లి మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సన్న పెద్దన్న, చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి రామకృష్ణ, నాగభూషణ, సత్తెప్ప, వెంకటప్ప, పూజారి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

తన మిత్రులు రమణ, లోకేష్ ఇద్దరికీ తీవ్ర గాయాలు

కొత్తచెరువు డిసెంబర్ 15 ప్రభాతవార్త


బాబా ఫక్రుద్దీన్ మృతదేహం

మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామ సమీపంలో వైయస్సార్ కాలనీ వద్ద శనివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు పోలీసు లు అందించిన వివరాలు మేరకు కడప జిల్లా వేంపల్లి మండలం వీరన్న గట్టుపల్లి గ్రామానికి చెందిన నబి కుమారుడు బాబా ఫక్రుద్దీన్ (18) తన మిత్రులు వెంకటరమణ లోకేష్ లు కలసి 13న శుక్రవారం పెనుగొండ బాబయ్య స్వామి దర్గా ఉరుసు మహోత్సవానికి వెళ్లారు 14న తేదీ శనివారం స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం బండపల్లి క్రాస్ వైయస్సార్ కాలనీ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పొలంకి వేసిన ముల్ల కంచికి ఉన్న దిమ్మెకు బలంగా ఢీకొనడంతో బాబా ఫక్రుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు ఆయన సహచర మిత్రులు వెంకటరమణ , లోకేష్ కి తీర్వ గాయాలు కాగా వారిని ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి మృతుడు తల్లి షేక్ రమీజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్ల తెలిపారు మృతదేహాన్ని పంచనామాకు తీసుకెళ్లినట్లు తెలిపారు

## లోక్ అదాలత్‌లో 26 కేసులు రాజీ.. కేసులు కొట్టి వేత

అగళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మడకశిరలో జరిగిన లోక్ అదాలత్‌లో భాగంగా అగళి మండలంలో 26 ఎక్సైజ్ కేసులను కొట్టి వేసినట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. జడ్జి అశోక్‌కుమార్ ప్రజలకు సత్వరమే న్యాయం అందించాలన్న ఉద్దేశ్యంతో లోక్ అదాలత్ పెట్టి 26 కేసులను కొట్టి వేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రెండు ఐపిసి కేసులు, ఒక అక్రమ ఇసుక రవాణాతోపాటు అల్లికెర గ్రామంలో వక్క చెట్ల నరికి వేత కేసు కూడా లోక్ అదాలత్‌లో వారు రాజీ కావడంతో కేసు కొట్టి వేశారు. అదే విధంగా మూడు గ్యాంబ్లింగ్ కేసులను కూడా లోక్ అదాలత్‌లో కొట్టి వేసినట్లు తెలిపారు. 14వ తేది మడకశిరలో జరిగిన లోక్ అదాలత్‌లో అగళి పోలీస్‌స్టేషన్‌లో ఉన్న కేసులను కొట్టి వేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

అగళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎంఎంపాళ్యం గ్రామంలో మాలలు ధరించి అయ్యప్పస్వాముల పడి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. స్వాములు మాలను ధరించి నిష్టతో ఉన్నారు. తెల్లవారు జామునే చన్నీటి స్నానం ఆచరించి అయ్యప్పస్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో గంధంతో అలంకరించడంతోపాటు పడిపూజ కార్యక్రమంలో స్వామిపై పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అయ్యప్పస్వామి విగ్రహం వద్ద కృత్రిమంగా ఏర్పాటు చేసి అయ్యప్ప స్వామి 18 మెట్లకు కర్పూరం వెలిగించి భజనలు చేశారు. అభిషేకం పడిపూజ మహా మ ంగళ హారతి అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.


అయ్యప్పస్వామి పడి పూజలో పాల్గొన్న మాలధారులు

## స్థానిక ఎన్నికల్లో ఏకైక జెండా టిడిపి జెండాను ఎగరవేసే విధంగా పనిచేయాలి..!

- టీటీడీ బోర్డు మెంబర్,ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త,

మన నియోజకవ ర్గంలో స్థానిక ఎన్నిక ల్లో ఏకైక జెండా టిడిపి జెండాను నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడు లా పనిచేసి టిడిపి జెండాను ఎగరేసే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు, ఆదివారం సాయంత్రం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నిన్నటి రోజు జరిగిన 47 సాగునీటి చెరువులు ఎన్నికల్లో భాగంగా సాగునీటి అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లకు ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా టిడిపి బోర్డ్ మెంబర్,ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ సాగునీటి అధ్యక్షులు . ఉపాధ్యక్షులు . టిసి మెంబర్లు .స్థానిక ఎన్నికల్లో మీరందరూ మీకు వచ్చినటువంటి పదవులను బాధ్యతగా భావించి గౌరవ మర్యాదలతో ప్రజలు ఎక్కువ మంచి పేరు తెచ్చుకునే విధంగా పనిచేయాలని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ మీకు మా ఇద్దరి ద్వారా మీకు కానీ ప్రజలకు కానీ ఎప్పుడు అవసరమున్న ఎప్పుడు ఏ పని అవసరమున్న ఏ సమయంలోనైనా మీ పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారికి తెలియజేశారు .జగన్ లాంటి దుర్మార్గుడి దగ్గర నుంచి వ్యవస్థను కాపాడుకోవడానికి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి సీఎం చంద్రబాబుకు మరికొంత శక్తిని ఇవ్వాలంటే తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం ప్రజలకు మంచి చేయడం పరిపాలన సక్రమంగా చేయడం ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అన్నిటిని కుల మతాలకు ఖిపార్టీలకు అతీతంగా అందించినప్పుడు టిడిపి పార్టీ ఓటు బ్యాంకు పెరిగే అవకాశం ఉందని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో నాయకులు , కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలి స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చిన మనమందరం కలిసికట్టుగా పనిచేసి మన కూటమి ప్రభుత్వం జెండాను ఎగరవేయాలి అన్నారు . తెలుగుదేశం పార్టీకు నష్టం చేకూర్చే వారిని ఉపేక్షించబోమని ఘాటుగా తెలిపారు. నిన్నటి రోజు సాగునీటి ఎన్నికల్లో మన మండలంలో కుట్రలు చేసి ఎన్నికలను జరపకుండా చేశారని ఇలాంటి వారి కుట్రలు కుతంత్రాలు మడకశిర నియోజకవర్గంలో జరగనివ్వనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మద్దనకుంటప్ప, గణేష్, జిల్లా కార్యవర్గ కార్యదర్శి రాధాకృష్ణ, జడ్పిటిసి ఉమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, 47 సాగునీటి చెరువుల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు టిసిమెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, డిశంబర్, 15 ప్రభాతవార్త

మండల కేంద్రమైన చెన్నై కొత్తపల్లి,గ్రంథాలయంలో, గ్రంథాలయ అధికారి కే,జయరామ్ పాఠకులతో కలిసి, ఆదివారం, అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి, కార్యక్రమం నిర్వహించారు, ముందుగా నివాళులు అర్పిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈసందర్భంగా గ్రంథాలయఅధికారి మాట్లాడుతూ, పొట్టిశ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని, ఆంధ్రరాష్ట్రంలో కొన్ని ప్రాంతాలను కలిపి ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేయాలని 58రోజులు నిరాహారదీక్ష చేసిన ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబరు 1 తేదీన ఏర్పడిందని అన్నారు బ్రిటీష్ వారి హయంలో రెండుసార్లు , స్వాతంత్రం వచ్చిన తరువాత రెండుసార్లు నిరాహార దీక్ష చేపట్టిన పొట్టి శ్రీరాములు ఐదవ నిరాహార దీక్షను తెలుగు రాష్ట్రంకోసం దీక్షచేస్తూ 1952డిసెంబరు 15 న ఆత్మార్పణమయ్యారు,కావున ఆయనను జ్ఞాపకము చేసుకొంటూ నివాళులు అర్పించడం, జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాక

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర సెర్ఫ్, ఎం ఎస్ ఎం ఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈనెల 16వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన సోమవారం ఉదయం విశాఖపట్నం నుండి విమానంలో బయలుదేరి ఉదయం 9:30 గంటలకు బెంగుళూరు విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడినుండి రోడ్డు మార్గం గుండా ఉదయం 11:30 నుండి 12.30 వరకు చిలమత్తూరు మండలంలోని టేక్ లోడ్ నందు పలు కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. టేక్ లోడ్లోని విశ్రాంత గృహమునందు కొంతసమయం విశ్రాంతి తీసుకుని పెనుగొండలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 6.00 గంటల వరకు జిల్లాలో లీలీలీని,ఓీనిళిశి. అమలు పై, సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో పారిశ్రామికవేత్తలు, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని ఉన్నతాధికారులు తదితరులు పాల్గొంతున్నట్లు తెలియజేశారు.

## గవిమఠం అభివృద్ధికి సీజీఎఫ్ నిధులు రూ.2.5 కోట్లు మంజూరు చేయండి

- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన పీఠాధిపతి చెన్నబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం అభివృద్ధికి సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధులు 2.5 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను గవిమఠం సంస్థానం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి కోరారు. మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో శనివారం రాత్రి ఆయన మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్ తదితరులపాటు కలిసి మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసి షాలువాకప్పి సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఆలయాల అభివృద్ధికి కేటాయించే నిధుల తరహాలో గవిమఠానికి నిధులు రావడానికి కృషి చేశాయని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ పీఠాధిపతి చెన్నబసవరాజేంద్రస్వామి ఆరోగ్యం, ఇతరత్రా అంశాలపై ఆరా తీసి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవిమఠం భక్తులు రాయల భీమన్న, యేళ్ళ తిమ్మప్ప, డి.ఎర్రిస్వామి తదితరులు ఉన్నారు.


రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి ఆశీర్వదిస్తున్న గవిమఠ సంస్థానం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్రస్వామి

# వైసీపీని వీడుతున్న నేతలు టీడీపీలోకి వందల కుటుంబాలు చేరిక ..!

**- రొల్ల మండలం దొడ్డేరి గ్రామంలో వైసిపి పార్టీని వీడి వందమంది కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి**

మడకశిర టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త,



వైసీపీ పార్టీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర నియోజకవర్గం వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం మొదలైందని ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. రొల్ల మండలం నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ కుండుమల తిప్పేస్వామి సమక్షంలో వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ రోళ్ళ మండలం ఈ దొడ్డేరి గ్రామ అభివృద్ధికి మీరు ఏ రకంగా అయితే చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నారో అంతే చిత్తశుద్ధితో మీకు పనిచేసి పెడతామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని అన్నారు. దొడ్డేరి గ్రామ ప్రజలు టిడిపి పార్టీలోకి రావడం మీ గ్రామాన్ని మీరు అభివృద్ధి చేసుకునేందుకు మంచి నిర్ణయం తీసుకున్నారని మీ కందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రొల్ల మండలం రత్నగిరి డ్యాం కొరకు ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి లతోపాటు ఇంజనీర్లతో కలిసి పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగింది అన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వడమే మా ధ్యేయమన్నారు. త్వరలో రంగనపల్లి గ్రామ సమీపంలో సబ్స్టేషన్ కు భూమి పూజ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి, మాజీ ఆసుపత్రి కమిటీ మెంబర్ గురుమూర్తి , మాజీ ఎమ్ పి పి కిష్టప్ప, క్లస్టర్ ఇంచార్జ్ భరత్ దొడ్డికి పంచాయతీ నాయకులు, లక్ష్మీపతి, ఉమేష్,నరసప్ప, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి

అగళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



దత్త జయంతిని పురస్కరించుకుని దత్త జయంతి వేడుకలను ఆదివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఎంఎం పాళ్యం వద్ద ఉన్న దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్తాత్రేయ స్వామి మూల విరాట్‌ను తెల్లవారు జామునుంచే అభిషేకాలు చేశారు. పూజారులు దత్తాత్రేయ స్వామిపై కీర్తనలు పాడారు. రాత్రి భజన సైతం చేశారు. స్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. పంచామృతాభి షేకం, పూజ అనంతరం మహా మంగళ హారతి కార్యక్రమంతో పూర్తి చేశారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై దత్త జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ మండలి వారు దివంగత సత్యనారాయణప్ప కుటుంబం వారు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

# అధికారులకు పట్టని అమరజీవి ఆత్మార్పణ దినం వేడుకలు

బత్తలపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ఎంపీడీవో కార్యాలయం



ప్రభుత్వం విడుదల చేసిన జీవో

తెలుగువారి ప్రత్యేక రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడడానికి ముఖ్య కారకులైన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను మండలంలో అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. తమిళ రాష్ట్రం నుండి ప్రత్యేక తెలుగు రాష్ట్రంగా ఏర్పడడానికి పొట్టి శ్రీరాములు తన జీవితాన్నే పణంగా పెట్టి సాధించి తెచ్చారు. ఆయన వర్ధంతి వేడుకలను ఆత్మార్పణ దినముగా ప్రతి యేడు డిసెంబర్ 15న అన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం సర్వసాధారణం. అయితే ఈ సంవత్సరం మండల పరిషత్ అధికారులు ఆదివారం రోజు కావడంతో ఆత్మార్పణ దినం నిర్వహించలేదని తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆత్మర్పణ దినం నిర్వహించాలని ప్రత్యేక జీవో విడుదల అయినప్పటికీ మండల అధికారులు మరవడం పట్ల ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. రాష్ట్రం సాధించి పెట్టిన మహనీయుని వర్ధంతినే అధికారులు మరిచారంటే వారి నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థమవుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటువంటి నిర్లక్ష్యపు అధికారులపై ఉన్నత్తాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# ఎంపిడిఒ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలు

**-నివాళులు అర్పించిన ఎంపిపి ప్రమీలమూర్తి, ఎంపిడిఒ నరేంద్రకుమార్**

గోరంట్ల, డిసెంబర్ 15 ప్రభాతవార్త



వర్ధంతి వేడుకల్లో ఎంపిపి, ఎంపిడిఒ

మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్‌వల్లబాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ప్రమీల, మండల ఉపాధ్యక్షులు నాగభూషణ్, ఎంపిడిఒ నరేంద్రకుమార్, మండల పరిషత్ ఉద్యోగులు, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం ఉద్యోగులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. ఆంధ్రులకు ప్రాంత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన వారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆంధ్ర రాష్ట్ర సాధనకై 56 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి 1952 డిసెంబర్ 15న అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుందాం, వారి ఆశయాలను కొనసాగిద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలమూర్తి, ఎంపిడిఒ నరేంద్రకుమార్, వైస్ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి కార్యాలయం సిబ్బంది సతీష్, ఉపాధి హామి, పంచాయతీ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హెంజేరు సిద్దేశ్వర స్వామి లక్ష దీపోత్సవం,పూలరథోత్స వేడుకలు

అమరాపురం డిసెంబర్ 15 ప్రభాతవార్త



ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వర స్వామి



లక్ష దీపోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు



విచ్చేసిన భక్తులకు అన్నదాన దృశ్యం

జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయము నందు మార్గశిర పౌర్ణమి ఆదివారం లక్ష దీపోత్సవం మరియు పూల రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడంతో విచ్చేసే భక్తులకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ఆలయ అర్చకులు తెల్లవారుజామున పంచామృత అభిషేకం రుద్రాభిషేకం మరియు విశేష పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుదంపతులు, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని లక్ష దీపోత్సవం పూలరతోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవాలయ ప్రాంగణంలోని దొడ్డేశ్వర దేవాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజల్లోపాల్గొన్నారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కే. కరే గౌడ్, దేవాలయ కార్య నిర్వహణ అధికారి బి నరసింహరాజు ఆధ్వర్యంలో విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పీటీసీ నరసింహమూర్తి, శివరుద్రప్ప, సీనియర్ నాయకులు కుమార్‌స్వామి, జయకుమార్, రామచంద్రప్ప, క్రిష్ణమూర్తి, మద్దనకుంటరఘు, అగ్రహారం నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర కర్ణాటక తమిళనాడు తెలంగాణ తదితర ప్రాంతాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి దేవాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు సిద్దేశ్వర స్వామి అన్నదాసో కేంద్రం నందు మడకశిర ఫారెస్ట్ అధికారి కుల్లాయప్ప, హేమావతి అశ్వర్థనారాయణ, చెళ్ళకెర లక్ష్మీనారాయణ చార్ , భీమ సముద్రంసిద్ధప్ప అమరాపురం అద్దూరి ఈరన్న వీరి ఆధ్వర్యంలో అన్నదాసోహాన్ని నిర్వహించారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుడిబండ ఎస్సై రాజు కుల్లాయప్ప ఆగలి ఎస్సై వీరేష్ అమరాపురం ఎఎస్ఐ రామాంజనేయులు, గుడిబండ చంద్రశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 15 (ప్రభాత వార్త)



నూతన గృహప్రవేశానికి హాజరైన కాపు రామచంద్రారెడ్డి

పట్టణంలోని 14 వ వార్డు నందు నూతనంగా నిర్మించిన ఇంటి నూతన గృహప్రవేశ శుభ కార్యక్రమానికి రాయదుర్గం నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిజెపి నాయకులు ఆదివారం రోజున కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహప్రవేశ శుభ కార్యక్రమానికి హాజరై కానుకలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కు నూతన గృహ కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు సత్యనారాయణ,అజయ్ కుమార్, ఒబా నాగరాజు, అబూ బకార్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 2004 పూర్వ విద్యార్థుల.. అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**- పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకి 70 వే లు విరాళం**

కొత్తచెరువు డిసెంబర్ 15 ప్రభాతవార్త



20042005 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం లోగ్రూప్ ఫోటో దృశ్యం

కొత్తచెరువు మండలం బండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అప్పటి పదవ తరగతి 2004 2005 పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బండ్లపల్లి హైస్కూల్లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనంలో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని వారి యొక్క సాధక బాధక లు నెమరు వేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రధానోపాధ్యాయులు కే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత మళ్లీ మనమంతా ఒకచోట కలవడం చాలా సంతోషమన్నారు. అప్పుడు గురువుల అందించిన మంచి విద్యాభ్యాసం , వారు చెప్పిన విద్యాబుద్ధులు తోనే మేము ఈరోజు మంచి ప్రయోజకులు అయ్యాయమన్నారు. ఇక్కడ విచ్చేసిన మా గురువు లందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నామన్నారు. అప్పటి గురువులు గోపాల్ ,భాస్కర్ ,భారతి ,ఇంద్రజ ,గోవిందప్ప, వెంకటరమణ ,నాగేంద్ర , గురువులకు పూర్వ విద్యార్థులంతా కలిసి పూలమాలలు వేసి దుశ్శాలవాలతో సత్కరించారు. విద్యాభ్యాసం చేసిన పాఠశాలకు వారి జ్ఞాపకార్థం సీసీ కెమెరాల ఏర్పాటుకు 70వేల రూపాయలు విరాళం ప్రకటించినట్లు వారు తెలిపారు. విద్యార్థులు మంచి భోజనం సౌకర్యం ఏర్పాటు చేశారు.

# రాయలసీమ మహాకవి సమ్మేళనంలో మల్యవంతం కవి అమర్నాథ్ కి సన్మానం

బత్తలపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



కవి అమర్నాథ్ ను సన్మానిస్తున్న దృశ్యం

మండలంలోని మాల్యవంతం గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త లక్ష్మీదేవి, ఆటో డ్రైవర్ శ్రీనివాసుల దంపతుల కుమారుడు " కవి సాకే అమర్నాథ్" అనంతపురం జిల్లా స్థానిక ఎస్. ఎస్.బి. ఎన్ డిగ్రీ కళాశాల లో నిర్వహించిన ఎనిమిదవ రాయలసీమ మహాకవి సమ్మేళనములో సన్మానం చేసినట్లు తెలిపారు. ఆదివారం కవి అమర్నాథ్ మాట్లాడుతూ దత్త మండలాల కేంద్రంగా, అనంతపురం కలెక్టర్ గా పని చేసిన థామస్ మన్రో పై రాసిన కవిత్వానికి ఈ సన్మానం అందుకున్నట్టు తెలిపారు.

# గుత్తిలో ఘనంగా పటేల్, పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

గుత్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త




నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ఆదివారం సర్దార్‌వల్ల బాయ్‌పటేల్ 74వ వర్ధంతి, అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుళ్లాయిబాబు, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కిషోర్‌బాబు, నాగసుదర్శన్, వెంకటేష్, సూరి, పాల్గొన్నారు.

# గుత్తిలో టిడిపి సీనియర్ నేత మృతి

గుత్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని పాత కుమ్మర వీధిలో నివాసం వుండే టిడిపి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ (70) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవారు. ఆయన మృతి పట్ల టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, తెలుగుయువత కన్వీనర్ సుధాకర్‌నాయుడు, లక్ష్మణ్‌చౌదరి, తదితరులు ఆయన మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా వుంటుందని వారు హామీ ఇచ్చారు.

# 1104 డివిజన్ కార్యదర్శి ప్రసాద్‌కు ఘన సన్మానం

గుత్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



సన్మానం చేసిన దృశ్యం

గుత్తి ట్రాన్స్‌కో డివిజన్ 1104 విద్యుత్ శాఖ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా లైన్‌ఇన్‌స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ మూడవసారి ఏకగ్రీవంగా ఎంపికైనందుకు ఆదివారం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్నింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డానియల్, శ్రీనివాసులు, రవికుమార్, భాస్కర్, ప్రవీణ్, శివకుమార్, రవిచంద్ర, ఖాజా, శ్రీనివాసులు, శివశంకర్, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

**- బీసీ బాలుర వసతిగృహంలో చిత్రపటానికి నివాళి**

వజ్రకరూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త



వజ్రకరూరు బీసీ బాలుర వసతిగృహంలో జరిగిన పొట్టి శ్రీరాములు వర్ధంతి దృశ్యం

వజ్రకరూరు మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహంలో ఆదివారం వసతిగృహం సంక్షేమాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి ఘనంగా జరిగింది. కార్యక్రమానికి జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరుకాగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు 41 రోజులు ఆమరణ నివాహార దీక్షచేసి ప్రాణ త్యాగం చేశారన్నారు. ఆయన జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం కృషి చేసిన మహనీయులని కొనియాడారు.

# హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిభిరం

పావగడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

పావగడ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఆదివారం హెల్ప్ సొసైటీ, సేవా ట్రస్ట్, ఆకాష్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెల్ప్ సొసైటీ అధ్యక్షులు మానం శశికిరణ్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతిఒక్కరూ తమఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. తమఇంటిచుట్టూఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రైతు సంఘం అధ్యక్షులు నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ఉచిత ఆరోగ్య శిభిరాలు పేదలకు చాలా ఉపయోగపడుతాయన్నారు. తాలూకాలో హెల్ప్ సొసైటీ, సేవాట్రస్ట్ ఆధ్వర్యంలోచేస్తున్న సమాజసేవలను ప్రశంసిస్తూ ఇటువంటి ఉచితఆరోగ్యశిభిరాలను అందరూ సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. కమ్మసంఘం అధ్యక్షుడువైఆర్‌చౌదరి మాట్లాడుతూ.. ఆంధ్ర సరిహద్దు గ్రామమైన బీముని కుంటే గ్రామంలో ఉచిత ఆరోగ్య శిభిరాలను ఏర్పాటు చేయాలని అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ.. పావగడ తాలూకాలో హెల్ప్ సొసైటీ చేస్తున్న సమాజ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు సంధ్య మానం శశికిరణ్, కౌన్సిలర్ గొర్తి నాగరాజు, అమిలినేని నర్సింహమూర్తి, అమిలినేని నరేష్, మాసినేని లోకేష్, బేకరీ నాగరాజు, ఆకాష్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సభ్యులు పాల్గొన్నారు. దాదాపు 200 మంది దాకా రోగులు పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

బత్తలపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ నరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు బత్తలపల్లి ఆర్డిటిలోని బుద్ధి బుద్ధి మాంద్యం వికలాంగ పిల్లల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో పిల్లలకు కేక్ కట్ చేసిన అనంతరం పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బోయపాటి అప్పస్వామి, మాల్యవంతం బాబు, గంటాపురం అశోక్, ఇర్షాద్, దివాకర, ధర్మవరం చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమిద్యాల గ్రామంలో నివాసగృహంలో చోరీ

**-రూ.1.7 లక్షలు విలువచేసే మోటార్లు, బంజర్ కేబుళ్లు అపహరణ -రూ.1.5 లక్షలు విలువచేసే రాగి, ఇత్తడి ఆండాలు, వస్తువులు ఎత్తుకెళ్లి దొంగలు**

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



గవాక్షం కడ్డీలు విరిచిన దృశ్యం



ఇంటి వెనుక తలుపులు తెరిచిన దృశ్యం

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని ఓసీ కాలనీలో గల కొరకూటి పవన్‌కుమార్ అలియాస్ మారుతికు చెందిన పాత కాలంనాటి పెద్ద ఇంట్లో చోరీ జరిగింది. పిల్లల చదువుల కోసం పవన్‌కుమార్ కుటుంబం ప్రస్తుతం అనంతపురంలో నివశిస్తూ అప్పుడప్పుడు స్వగ్రామానికి వచ్చిపోవడం జరుగుతోంది. దీన్ని ఆసరాగా చేసుకున్న దొంగలు ఇంటి గావాక్షం కడ్డీలు విరిచి లోపలికి ప్రవేశించి వెనుక వైపులు తలుపులు తెరిచి ఇంట్లోని 75వేల రూపాయలు విలువచేసే 10 హెచ్‌పీ విద్యుత్ మోటారు, 45వేల రూపాయలు విలువచేసే 7.5 హెచ్‌పీ మోటారు, 50వేల రూపాయలు విలువచేసే బంజర్ కేబుల్ మూడు పెద్ద కట్టలు, మూడు సిల్వర్ కేబుల్ కట్టలు, 1.5 లక్షల రూపాయలు విలువ చేసే పాత కాలంనాటి రాగి, ఇత్తడి ఆండాలు, ప్లేట్లు, గ్లాసులు ఇతరత్రా వస్తువులను ఎత్తుకెళ్లారు. పవన్‌కుమార్ శనివారం సాయంత్రం ఇంటికి రాగా గవాక్షం కడ్డీలు విరిచి ఉండటంతో ఇంటిని మొత్తం పరిశీలించగా ఆయా వస్తువులు అపహరణకు గురైనట్లు నిర్ధారించాడు. చోరీ విషయాన్ని 100కు ఫోన్ చేసి పిర్యాదు చేశాడు. దీంతో శని, ఆదివారాల్లో యుపీఎస్ సీఐ బి.మహానంది సిబ్బందితో చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి దొంగల కోసం అన్వేషణ మొదలు పెట్టారు. మండలంలో చోరీలు కొనసాగుతుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# లత్తవరం గ్రామంలో చురుగ్గా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**- రూ.10 లక్షల వ్యయంతో లక్ష్మీనరసింహస్వామి కొండ వరకు రోడ్డు**

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



లత్తవరం గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 10 లక్షల రూపాయల వ్యయంతో లక్ష్మీనరసింహస్వామి కొండ వద్ద నుండి పంచాయతీ కార్యాలయం వరకు 240 మీటర్ల పొడవునా సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం రెండవ రోజూ కొనసాగాయి. పనులను గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ వంకలపాటి లక్ష్మి, వార్డు సభ్యులు సాకే రామాంజినేయులు, దూరం భోగేష్, జె.మోహన్, బి.రాజేష్, బి.సువర్ణమ్మ, కె.చంద్రకళ, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ ఓబులేసు, టీడీపీ నాయకులు వి.మోహన్, బన్నెల రామకోటి, చాకలి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# నెరమెట్లలో 16 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

**-5 ద్విచక్రవాహనాలు, రూ.13,720 నగదు స్వాధీనం**

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించి 16 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5 ద్విచక్ర వాహనాలతో పాటు 13,720 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఉరవకొండ యుపిఎస్ సిఐ బి. మహానంది, ఎస్సై పి.జనార్ధన నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సచివాలయం వెనుక పేకాట ఆడుతున్నారన్న ఖచ్చితమైన సమాచారంతో సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించామన్నారు. పట్టుబడిన పేకాట రాయుళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకు చెందిన గ్రామ సర్పంచ్ యోగేందరరెడ్డి , తిమ్మరెడ్డి , వన్నూర్ స్వామి తదితరులు ఉన్నారన్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు.

# పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకల్లో గోరంట్ల వైసిపి నేతలు

గోరంట్ల, డిసెంబర్ 15 పభాతవార్త



నివాళులు అర్పిస్తున్న వైసిపి నాయకులు

పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకల్లో వైసిపి నాయకు లు, కార్యకర్తలు పాల్గొని పూలమా లలు వేసి ఆయన కు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ కోసం ఆయన చేసిన కృషిని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పట్టణ మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, టౌన్ కన్వీనర్ మేదర శంకర, వైసిపి రాష్ట్ర వర్తక వాణిజ్య విభాగం అధికారప్రతినిధి సుకుమార్‌గుప్తా, అతావుల్లా, సత్తి, శివ, లక్ష్మీనారాయణ, సుభాన్, చాంద్‌బాష, పతినాయక్, యాదవ్, రామాంజనేయులు, ఆరిఫ్, చాంద్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విడపనకల్లు, డిసెంబర్ 15 ప్రభాతవార్త



అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జింకల రామన్న

మండలంలోని హావళిగి గ్రామంలో 4,5 జిబిసి కాలువలకు 1-నుండి 12 ప్రాదేశిక నియోజకవర్గాల సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవమైంది. సాగునీటి సంఘం అధ్యక్షునిగా జింకల రామన్న, ఉపాధ్యక్షునిగా ఎన్.వెంకటేశులు ఎన్నికయ్యారు. సభ్యులుగా కావాలి నాగంద్ర, కావాలి రామన్న, అశోకచక్రవర్తి, మీనాక్షి, శీన, కొల్లమ్మ, ఆంజనేయులు, రామాంజినేయులు, తిప్పేస్వామి ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారులు ధృవీకరణపత్రాలను అందచేశారు. వీరిని కూటమి నాయకులు అభినందించారు.

